11 CTR 2:11 CTR 2.qxd 7/11/2026 10:51 PM Page 1



# దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**



చిత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:

చిత్తూరు గిరింపేటలోని ప్రముఖ శ్రీదుర్గమ్మ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. శనివారం దుర్గమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా ఏర్పాటుచేసారు. ఎమ్మెల్యే సమక్షంలో కమిటీ ఛైర్మెన్‌గా బైసాని బాబురావు మరో ఎనిమిది మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేసారు. నూతన కమిటటీ ఆద్వర్యంలో ఆలయంలో పూజ, హోమాది కార్యక్రమాల సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా అందాలనీ, ఆలయ అభివృద్ది పనులు వేగంగా చేపట్టాలన్నారు. తాను బెంగళూరు నుంచి చిత్తూరుకు తిరిగి వచ్చిన క్రమంలో ఎన్నికలకు ముందు దుర్గమ్మ తల్లిని దర్శించుకొని పూజలు చేసానని, అమ్మవారి ఆశీస్సులతోనే ప్రజాసేవ కోసం ఎమ్మెల్యేగా మీ ముందుకు వచ్చానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారిహేమలత, జిల్లా బిజెపి అధ్యక్షుడఉ జగదీశ్వరనాయుడు, కూటమినాయకులు ఎఎస్ మనోహర్, అముద, రాజేష్‌కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు, వెంకటేష్‌యాదవ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడి సన్నిధిలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, జులై 11 ప్రభాతవార్త:





కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి స్వతంత్ర్య దేవ్ సింగ్, గుంతకల్లు ఎమ్మెల్యే గమ్మనూరు జయరాం, కడప అర్టీసీ జోన్ ఛైర్మన్ పూల నాగరాజులులు వేరు వేరుగా కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఎఇఒ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఎఇఒ ధనపాల్, అర్చకులు ఆలయ మర్యాదలతో గాలి గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలో కూడా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేద మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరిటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాలాజీ నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## 8 ఏళ్ళ నిరీక్షణ అనంతరం టిడ్కో లబ్దిదారులకు అందిన వాటా సొమ్ము

**– అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే గురజాల హామీ**

చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:



టిడ్కో ఇళ్ళ నిర్మాణాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలో చెల్లిం చిన లబ్దిదారుల వాటా మొత్తంను ఇళ్ళు రద్దు అయిన లబ్దిదారులకు 8 సంవత్సరాల అనంతరం ప్రస్తుత ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ళను నిర్మించకపోగా, లబ్దిదారులకు మంజూరైన ఇళ్ళను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. లబ్దిదారులు ప్రభుత్వానికి టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం చెల్లించిన వాటా మొత్తాలను సైతం చెల్లించలేదని ఆరోపించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ళు రద్దయిన వారి సొమ్ములు ప్రస్తుతం తిరిగి చెల్లిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండటంతో ఇళ్ళు రద్దయిన లబ్దిదారులకు వారి వాటా సొమ్మును తిరిగి తెలుస్తున్నట్లు తెలిపారు. చిత్తూరులో అర్హులైన వారికి ఇళ్ళు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా టిడ్కో ఇళ్ళు కేటాయించని 672 మంది లబ్దిదారులకు రూ.3.71 కోట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, కూటమి నాయకులు ఆముద, రాజేష్‌కుమార్‌రెడ్డి,వెంకటేష్‌యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంకు కృషి

యాదమరి, జులై 11 ప్రభాతవార్త:



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యాదమరి పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని శనివారం యాదమరిలో పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్ఎంలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన సంతానం అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య శిశువు జన్మించాలంటే బిడ్డ బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాలు వ్యవధి పాటించాలని, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఒకవేళ వివాహం జరిగితే వివాహ వయస్సు వచ్చే వరకు పిల్లలు జన్మించకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ జనాభాలో భారతదేశం జనాభా అధిక జనాభా కలిగి వుందని అయితే వారిలో వృద్ధుల శాతం అధికంగా వుండటంతో దేశ అభివృద్ధి కుంటు పడే అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జగదీష్, పబ్లిక్ హెల్త్ నర్స్ నిర్మలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, సురేంద్రరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో వైసీపీ నాయకులు



పుల్లంపేట,జులై 11 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రంగంపల్లి పంచాయతీ గొల్లపల్లిలో శనివారం సర్ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయ కులు మాట్లాడుతూ ఇప్పటివరకు రంగంపల్లి పంచాయతీలోని 80 ఓటర్లకు సంబంధించిన అప్లికేషన్లన్నీ ఆన్లైన్లో నమోదు చేశారని, ఇక రెండు రోజులే సమయం ఉన్నందున వైసిపి బూత్ కమిటీ అధ్యక్షుడు చెంగల్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓ ఇవ్వాల్సిన ఆధార్ కార్డు ఫొటోస్ వంటి ఇతర ఆధారాలను దగ్గరుండి బి ఎల్ ఓ లకు సహాయ సహకారాలు అందిస్తున్నారు, పుల్లంపేట మండల వైసిపి బూత్ కమిటీ కన్వీనర్ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ఓటరు జాబితాలోని ప్రతి ఓటరుకు ఎన్నిమరేషన్ ఫారాలు అందించడం జరిగిందని, ఈ ఎన్ని రేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి బి ఎల్ ఓ లకు అందించాలన్నారు, వైసీపీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మండలం శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్లు తమకు ఇచ్చిన ఎండిమినేషన్ ఫారాలను తప్పులు పోకుండా నింపి ఓటరుకు సంబంధించిన ఆధార్ కార్డు ఫోటో తప్పనిసరిగా ఇవ్వాలన్నారు, సర్ ఫ్రక్రియలో భాగంగా టీ కమ్మ పల్లె పంచాయతీలో బలిజిపల్లె గ్రామంలో వీరు పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట సుబ్బమ్మ బి ఎల్ వోలు చంద్రకళ, పావని,మానిక, లత, వెంకట లక్ష్మ మ్మ,ఎంపీటీసీఆలం చెంగయ్య గారాలమడుగు మాజీ సర్పంచ్ పోలి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ముత్సలగుంటలో ఎస్ఏఎల్సి స్త్రీల మహా సమాజం విజయవంతం

రైల్వేకోడూరు రూరల్, జులై 11 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ దొరవారి సత్రం మండలం ముత్సలగుంట లో శనివారం రైల్వే కోడూరు లోని ఎస్ ఏ ఎల్ సి చర్చి స్త్రీల మహా సమాజం కోడూరులో ఎంతోమంది చర్చి మహిళలు ఒకరోజు రేట్రీట్ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోడూరు నుండి దాదాపు భారీగా మహిళలు పాల్గొని దేవుని వాక్య పఠనము స్త్రీల సమాజము తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో దేవుని వాక్యాలను బోధకులు పాల్గొన్న వారికి ఉపదేశించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నుండి ప్రతి ఏటా వందలాది మహిళలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ఉమెన్ సమాజ ప్రెసిడెంట్ శ్రీమతి బి గ్లోరీ మేరీ, శ్రీమతి ఎస్ స్వర్ణలత, శ్రీమతి పి మేరీ మరియు సంఘ సమాజ మహిళలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సిఎం చర్యలు - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, జూలై 11 ప్రభాతవార్త



కుప్పం ప్రాంతంలో ఆలయాల అభివృద్ధికి సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వెంకటేపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ ఆలయ నిర్మాణ పనులను 25లక్షలతో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా నియోజకవర్గంలో 134ఆలయాలను సిఎం చంద్రబాబు 34కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు పెద్ద ఆలయాలకు సైతం నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, మాజీ అధ్యక్షుడు జనార్ధనరెడ్డి, ఎల్.జయరాంరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు గోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాజేంద్ర, శివకుమార్, బాలాజీ, ఏరియా ఆస్పత్రి సభ్యుడు మంజునాథ్‌గౌడు, బాలు, సురేష్, శకుంతల, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరి గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన

రామకుప్పం ,జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని ఉన్సిగానిపల్లి గ్రామంలో ఊరి గంగమ్మ ఆలయ ప్రతిష్టాపన సులోచన గుర్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం గణపతి పూజ ,కంకణదార, యమున పూజ, పుణ్యా హవాచనం, దేవనంది, అంకురార్పణ, కలశ స్థాపన వేద పండితులు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శిల విగ్రహం పురవీధుల్లో విహరింపజేశారు. సాయంత్రం పండరి భజన చేపట్టి భక్తులను ఆహ్లాద పరిచారు. ఆలయ నిర్వాహకులు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు.

## అర్హులందరూ ఓటు హక్కు కలిగిఉండాలి

రామకుప్పం, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని ఓటు హక్కును అర్హులందరూ కల్పించుకోవాలని టిడిపి మండ ల అధ్యక్షుడు వెంకటరమణ, ఎంపీపీ సులోచ నగుర్రప్ప పేర్కొన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. గ్రామా ల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి ఓటర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమయం తక్కువగా ఉన్నందున వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్,కో ఇంచార్జ్ నాగభూషణం, వెంకటాచలం, కడ సభ్యుడు రఘు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, మునీంద్ర నాయక్, జైయి తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటప్ ఆర్ కె పి ఎం 2

## నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం భరోసా

రామకుప్పం, జూలై 11 ప్రభాతవార్త



సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిరుపేద కుటుంబాలకు పీ ఫోర్ ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని టిడిపి మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి పేర్కొన్నారు. రామకుప్పం పంచాయతీలోని అయ్యప్ప గాని పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ ప్రమాదవశాత్తు రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతినడంతో వారి కుటుంబానికి పీ ఫోర్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో పేద ముస్లిం కుటుంబానికి రెండు కుట్టుమిషన్లకు గాన 57 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సీఎం చంద్రబాబు నాయుడు పీ ఫోర్ ద్వారా ఆర్థిక సాయం అందించినందుకు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామరాజు నాయక్, సీతాపతి, గంట్ల రెడ్డి, రవి రెడ్డి, మురళి, బాలరాజు, ఆదిల్, సురేష్, మంజునాథ్, చలపతి, శంకరప్ప, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత లోకేష్‌కు గౌరవ డాక్టరేట్



గుడిపాల, జులై 11 ప్రభాతవార్త:

గుడిపాల మండల కేంద్రంలోని సిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత లోకేష్‌కు బెంగ ళూరులోని భారత్ కాల్పనిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను శనివారం ప్రదానం చేసింది. గత 25 సంవత్సరాలుగా లోకేష్ విద్యారంగం, సామాజిక రంగానికి చేసిన సేవలను గుర్తించిన కాల్పనిక విశ్వ విద్యాలయం ఈ డాక్టరేట్‌ను లోకేష్‌కు అందజేసింది. ఈ సందర్భంగా సిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత, డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ డాక్టరేట్ అందుకోవడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని, ఇది ఒకరిలో విమర్శనాత్మక ఆలోచన మంచి నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందిస్తుందన్నారు. సామాజిక అభివృద్ధిలో భాగంగా యువతకు విద్యతో పాటు మంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు.

## పిఆర్‌సి ప్రకటనలో కూటమి ప్రభుత్వం విఫలం

**– రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిశేఖర్‌రెడ్డి**

చిత్తూరుహెల్త్, జులై 11 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగులకు పిఆర్‌సి ప్రకటించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి 6 నెలల్లోపు పిఆర్‌సి అమలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం జులై 1 నాటికి మూడు సంవత్సరాలు దాటినా పిఆర్‌సి కమీషన్ వేయడంలో ప్రపంచ రికార్డు నెలకొల్పిందని ఆయన ఎద్దేవా చేశారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు ఉద్యోగులకు ఏమి మేలు చేశారనే విషయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీసం 30 శాతం తాత్కాలిక భృతిని సైతం ప్రకటించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికే 5 డిఎలు విడుదల చేయకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థికంగా లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సరెండర్ లీవుల డబ్బులు ఎన్‌క్యాష్‌మెంట్ కాలేదని, అయినప్పటికీ సొమ్ముకు ఇన్‌కమ్ టాక్స్ పడుతుందని ఆరోపించారు. పిఆర్‌సి, డిఎ బకాయిలు వేల కోట్ల రూపాయలు పేరుకుపోయాయని, ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం ఎంత చెల్లించాలో పేస్లిప్‌లో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం కలసివచ్చే జెఎసిలతో ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## విశేష ప్రతిభకు డాక్టరేట్ ప్రదానం

గంగాధర నెల్లూరు జూలై 11 ప్రభాతవార:

మండలంలోని సుందర్ పాజపురం వద్ద వున్న శ్రీవిశ్వం విద్యాసంస్థల కరస్పాండెంట్ జయచంద్రా రెడ్డి ప్రిన్సిపల్ చిట్టిబాబులకు విద్య సామాజిక సేవా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచినందుకు జూలై 11వ తేది భారత్ వర్చువల్ యూనివర్సిటీ పురస్కారాన్ని వీరికి అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ అరుదైన పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా వుందని, దీంతో విద్యా ప్రమాణాలలో సామాజికసేవ రంగాలలో మాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.వీరిని పాఠశాల యాజమాన్యం విద్యా బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు తల్లితండ్రులు అభినందించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## సీనియర్ నాయకులు మృతికి ఎమ్మెల్యే సంతాపం

పలమనేరు రూరల్, జూలై 11 ప్రభాతవార్త :

నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మృతికి శనివారం శాసనసభ్యుల అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. వీ.కోట మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఆర్. భక్తవత్సలం మరియు పలమనేరు మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మునస్వామి నాయుడులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల టీడీపీ నాయకులతో కలసి వారి భౌతికకాయాల సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఓదార్చి తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ స్వామి, హరినాథ్ రెడ్డి,పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, రామచంద్ర తదితరులున్నారు.

## పేదల వైద్యఅవసరాలకు సిఎం సహాయనిధి

**-ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**



చిత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:

నిరుపేదల వైద్యఅవసరాలకు సిఎం సహాయనిధి అండగా నిలుస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. శనివారం బివిరెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే నివాసగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం సహాయనిధి కోసం చిత్తూరు అర్బన్‌లో 7మంది, రూరల్ నందు 8మంది, గుడిపాల మండలంలో నలుగురు ధరఖాస్తు చేసుకోగా వారికి రూ. 12.76లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసారు. పేద, మధ్యతరగతి ప్రజల వైద్యఖర్చులకు సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కూటమినాయకులు సురేంద్రకుమార్, మోహన్‌రాజ్, సికె లావణ్య, రాజేష్‌కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు, బాలసుబ్రమణ్యంయాదవ్, నరేష్, రఘు,ధనసింగ్, హేమాద్రినాయుడు, మేషక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

చిత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:



శ్రీ జగన్నాథ రథయాత్ర పోస్టర్లను ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ శనివారం ఆవిష్కరించారు. జూలై 19న చిత్తూరులో నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమ పోస్టర్లను హరే కృష్ణభజన మందిర ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ నేతలు, స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే ఆదిష్కరించారు. అలాగే సాయంత్రం 4గంటలకు హరే కృష్ణ భజన మందిరం నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరుకావాలని సభ్యులు ఆహ్వానించారు. దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే: చిత్తూరు ప్రభుత్వాసుపత్రి వెనుక వున్న దర్గాను ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ శనివారం సందర్శించారు. దర్గాలో జరుగుతున్న ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మత పెద్దలతో ఎమ్మెల్యే కలసి ప్రార్థనలు చేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని అన్నదానం చేసారు.

## ఎట్టకేలకు రోడ్డుకు మోక్షం

చిత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:

చిత్తూరుపట్టణం, 3వ డివిజన్ శ్రీ సప్తకన్నికల గుడి నుంచి దొడ్డిపల్లెకు వెళ్లే గుంతలమయబైన రోడ్డుకు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ గ్రామప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కార్యరూపం దాల్చలేదు. చివరకు మాజీ కోఆప్షన్ సభ్యురాలు నళిని తిరుకుమరన్, తెదేపా నాయకులు ఎల్‌జిబి తిరుకుమరన్, మొదలియార్‌సంఘ నాయకులు గోపాలక్రిష్ణ, శ్రీ సప్త కన్నికల దేవస్థానం చైర్మెన్ బాలాజీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పట్టుబట్టి శుక్రవారం రాత్రి గుంతలమయమైన రోడ్డుకు తారు రోడ్డును వేయించారు. గుడి నుంచి దొడ్డిపల్లెకు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా రోడ్డు వేయడంతో గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, తెదేపా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ నెమలికొండ సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు

చిత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:



చిత్తూరు రూరల్‌మండలం, చెర్లోపల్లి గ్రామం నందు వెలసిన శ్రీ నెమలికొండ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో కృత్తిక సందర్భంగా ఆలయ పూజారి మురళి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈనెల 13వ తేది సోమవారం ఉదయం స్వామివారికి మండలాభిషేకం జరుగుతుందని,భక్తులుతమకుతోచినఫల, పుష్పాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## అనాధ శవానికి మాజీ సర్పంచ్‌చే అంత్యక్రియలు



కుప్పం, జులై 11 ప్రభాతవార్త.

డికెపల్లి మాజీ సర్పంచ్ డివి సుబ్రహ్మణ్యం (డికెపల్లి మణి)తనలోని మానవత్వాన్ని మరోమారు చాటుకున్నారు. ఈనెల 9వ తేదీ గురు_తెలియని వ్యక్తి కుప్పం గుడిపల్లె రైలు మార్గంలో రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. అయితే ఇతని తరపున బంధువులు రాకపోవడం,ఎవరూ అతన్ని గుర్తించకపోవడంతో రైల్వే పోలీసులు డికెపల్లి మాజీ సర్పంచ్ మణిని అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. దీంతో శనివారం మాజీ సర్పంచ్ మణి తన సొంత ఖర్చులతో మృతదేహానికి అంత్యక్రియలను నిర్వహించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓట రు జాబితాలో ఉండేలా చూడాలి

**పికేయం యుడా చైర్మన్ డాక్టర్ బి ఆర్ సురేష్ బాబు.**

కుప్పం, జూలై 11 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు చొరవ చూపాలని పి కే యం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు సూచించారు. శనివారం ఆయన మండలంలోని చందం ,నూలు కుంట, కొత్తపల్లి ,మిట్టపల్లి ,అడవి బూదుగూరు , మల్లానూరు పోలింగ్ బూత్ ల పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలు భర్తీ చేయడంలో ప్రజలకు ఇబ్బంది ఉంటే బిఎల్ఎలు, బి ఎల్ ఓ లు సహకరించాలని సూచించారు. గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఉంటే వారిని కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ఫారం 6 దరఖాస్తులను బిఎల్ఓ లకు అందజేయాలని ఆయన సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా పూరించి ఇచ్చేలా బిఎల్ ఓ,బిఎల్ఏ లు ప్రజలకు సహకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ , టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ఉచిత కంటి..చక్కెర వ్యాధి శిబిరం విజయవంతం

కుప్పం, జూలై 11 ప్రభాతవార్త



కుప్పం లయన్స్‌క్లబ్, పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రి అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటివైద్యం, చక్కెర వ్యాధి శిబిరం విజయవంతమై ఒది. ఈ సందర్భంగా వందమందికి పైగా ప్రజలకు ఉచిత కంటి, చక్కెర వ్యాధి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 16మందిని ఉచిత శస్త్ర చికిత్సల నిమిత్తం ఎంపిక చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సలహాదారు మహేష్, అధ్యక్షుడు పిజి సెల్వం, కార్యదర్శి చరణ్, సభ్యులు జయరాంనాయుడు, ఏకాంబరం, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంకు హాజరైన వారికి లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో భోజన వసతి కల్పించారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

శాంతిపురం, జూలై 11 ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవంను మండలం లోని రాళ్లబూదుగూరు పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డల మధ్య వ్యవధి, తల్లిబిడ్డల ఆరోగ్యం గురించి వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ మణి, నేతలు చెంగారెడ్డి, మురళిపాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో చాయ్ విత్ జనసైనిక్స్



సూళ్లూరుపేట, జూలై 11 ప్రభాతవార్త: సూళ్ళూరుపేట పట్టణం లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు చేపట్టిన చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమా న్ని శనివారం నిర్వహించారు. ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ సూచనల మేరకు, పార్టీ నాయకులు షేక్ మాభాష నాయకత్వంలో పరమేశ్వర నగర్‌లో మహిళ నేత సుజాత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిలా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల దాస్, కయ్యాలకోటి, రేవంత్, శరవణ, సురేష్, దయాకర్, సుధీర్, శరత్, పద్మజ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే శస్త్రచికిత్స చేయించుకొని ముంబాయిలో ఉన్నపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్రను పోషించాలని జనసేన పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సర్‌ను పరిశీలించిన అధికారులు



వాకాడు, జూలై 11 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్ కార్యక్రమా న్ని వేగవంతం చేయాలని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని ఎర్రగటి పల్లి, బాలిరెడ్డి పాలెం గ్రామంలోని సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వం సూచించిన ఆదేశాల మేరకు సర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా నిబంధన ప్రకారం పూర్తిచేయని సిబ్బందిపై శాఖ పరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే




వెంకటగిరి, జూలై 11 ప్రభాతవార్త: సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.నియోజకవర్గ పరిధిలోని కలువాయి, రాపూరు, సైదాపురం, బాలాయపల్లి, డక్కిలి మండలాలతో పాటు వెంకటగిరి రూరల్, వెంకటగిరి టౌన్ ప్రాంతాలకు చెందిన మొత్తం 48 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షల 22,606 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు, రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్ రెడ్డి, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 1140 కేసుల పరిష్కారం



సూళ్లూరుపేట, జూలై 11 ప్రభాతవార్త: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 1140 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి పి. సంయుక్త మాట్లాడుతూ కక్షిదారులు కోర్టుల చుట్టు తిరగకుండా రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని ఆమె తెలిపారు. రాజీయే రాజ మార్గమని దానిని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత వివాదాలు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. లోక్ ఆదాలత్‌లో సివిల్, క్రిమినల్, ఎస్‌టిసి కేసులతో కలిపి మొత్తం 1140 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఎం మురళీకృష్ణ, బార్ అసోసియేషన్ చెందిన లక్ష్మయ్య, ధర్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులకు ప్రవేశాలకు ఆహ్వానం

వాకాడు, జూలై 11 ప్రభాతవార్త: వాకాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ తెలిపారు. సిఇసి గ్రూప్ నందు ఐదు ఖాళీలు, ఎంఈసి గ్రూప్లో 25 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థి సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చి పాఠశాలలో చేరవలసిందిగా ఆయన కోరారు. కంపార్ట్మెంట్ పాస్ అయిన విద్యార్థులు కూడా దీనికి అర్హులే అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9704550099 ఫోన్ నెంబర్లు సంప్రదించగలరని ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు.

## లోక్ అదాలతో రాజీ పడినవారు...కలిసి మెలిసి ఉండాలి

**- జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ**



వెంకటగిరి, జూలై 11 ప్రభాతవార్త: లోక్ అదాలతో కేసులు రాజీ పడిన కక్షిదారులు కలిసి మెలిసి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ తెలిపారు. వెంకటగిరి కోర్టు ఆవరణలో మెగా లోక్ ఖాజాలతో జడ్జి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకదాలతో కేసులు రాజీ పడినవారు కక్షలు కొనసాగించకుండా కలిసి ఉండాలని సూచించారు. కేసులులో కోర్టులు చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా రాజీ పడాలని సూచించారు. కేసుల్లో ఉన్నవారికి రాజీనే రాజీ మార్గమని సూచించారు. 4,266 కేసులను రాజీ చేసినట్లు తెలిపారు. 30 లక్షల ఇరవై తొమ్మిది వేల 116 రూపాయలను పలు కేసుల్లో కట్టించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత సభ్యులు సుంకర రాజేష్, న్యాయవాదులు బాబ్జి, రాజారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గాంధీ, పి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వాలు లక్ష్యం

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



వెంకటగిరి, జూలై 11 ప్రభాతవార్త : చేనేత కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. 179 మంది చేనేత కార్మికులకు కోటి 58 లక్షల ముప్పై నాలుగు వేల రూపాయలు విలువ కలిగిన స్టాండ్ మగ్గాలు, చేనేత పరికరాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చేనేత కార్మికుల్లో ఇబ్బంది పడకూడదని గుంతల మగ్గం స్థానంలో స్టాండ్ మగ్గాలను ప్రభుత్వం సబ్సిడీకి పంపిణీ చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును కూడా ఇస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చేనేత కార్మికులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 180 మంది చేనేత కార్మికులకు కోటి యాభై ఎనిమిది లక్షల 34 వేల రూపాయలు, రెండో విడత 170 మందికి 61 లక్ష 54 వేల రూపాయల పరికరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు 10 శాతం నగదు చెల్లిస్తే 90 శాతం ప్రభుత్వం వాటా ఇస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికులకు నూరు సబ్సిడీ కూడా ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఏడి విజయానంద్, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, నాయకులు ఆనంద్, శ్రీనివాసులు, వెంకట ముని తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంరెడ్డి మృతికి మాజీ ఎంపి పరామర్శ



వాకాడు, జూలై 11 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి తండ్రి పాపారెడ్డి రాజారాం రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం గ్రామంలోని రాజారాంరెడ్డి పార్థివ దేహానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, తానంకి నాని, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి వరప్రసాద్, వాకాడు కోట చిట్టమూరు గూడూరు మండలాల వివిధ పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు, మాజీ ఎంపీ వరప్రసాద్ రావు, తానంకి నాని పురుషోత్తం రెడ్డిని పరామర్శించి ఆ ధైర్యపడదు, ఆ మంత అండగా ఉన్నామని ధైర్యాన్ని నింపారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**- నియోజకవర్గ ఎలక్ట్రో అధికారి భరత్ నాయక్**

వెంకటగిరి, జూలై 11 ప్రభాతవార్త: ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ ఎలక్ట్రో అధికారి భరత్ నాయక్ తెలిపారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సేవల నాణ్యతను, పెండింగ్ పనుల పురోగతిని తెలుసుకునేందుకు సర్ కార్య క్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియతో పాటు గ్రామాల్లోని మౌలిక వసతులపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు.రాబోయే ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించేందుకు వీలుగా మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ప్రత్యేక అధికారి నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పి.శిరీష, ఆర్ఐ రాజేష్, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్లకు సర్టిఫికెట్స్ ప్రదానం



పుత్తూరు, జూలై 11 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మూడు సంవత్సరాలు శిక్షణ పొందిన ఎన్‌సిసి క్యాడెట్లకు శనివారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణ వల్ల నాయకత్వ లక్షణాలు, సమయపాలన అలవడు తాయన్నారు. సైన్యం, పోలీస్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలుంటాయని తెలిపారు. తిరుపతిలోని ఎన్‌సిసి 29వ ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ తేజేశ్వరరావు ఎన్‌సిసి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పుత్తూరు, నగరి, కార్వేటినగరం ప్రభుత్వ కాలేజీల ఎన్‌సిసి క్యాడెట్లకు సర్టిఫికెట్ల అందించారు. కార్యక్రమంలో పుత్తూరు కాలేజీ ఎన్‌సిసి అధికారి కెప్టెన్ ఎం.శ్రీనివాసులు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ ప్రభాకరరావు, డాక్టర్ వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల సానుభూతి దృక్పథంతో మెలగాలి

**-మెరుగైన సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలి**

**-ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలు**



పలమనేరు రూరల్, జూలై 11 ప్రభాతవార్త : పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి, జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావులు సంయుక్తంగా ప్రకటించారు. పలమనేరు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, ఏరియా ఆసుపత్రిలో జరిగిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలలో శనివారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలికల వసతి గృహాన్ని రూ. 20లక్షల ఎంపీ నిధులతో పునర్నిర్మించడాన్ని ప్రారంభించారు. అనంతరం వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీల అవసరాలకు సోలార్ మరియు సింటెక్స్ ట్యాంకు అవసరమని గుర్తించి త్వరలో ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖా అధికారులకు సూచించారు. తదనంతరం పలమనేరు ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ మరియు రూ. 3.80 లక్షలతో ఏర్పాటు చేసిన డబుల్ ఫ్రీజర్ ను వారు ప్రారంభించారు. తదనంతరం ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీలు అక్కడ అందుతున్న సేవలు మరియు సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమైన పరికరాలు ఇతరత్రాల గురించి సూపరింటెండెంట్ మమతా రాణి వారి దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతంలోని ఆసుపత్రిని ఉన్నతీకరించాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలో సంబంధిత శాఖ మంత్రితో పాటు ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో ఆసుపత్రిని అభివృద్ధిలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఇదే సమయంలో వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుకూల మరియు సానుభూతి దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. రోగులకు మెరుగైన సేవలు అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు ఆసుపత్రికి మంచి పేరును తీసుకొచ్చేందుకు అందరు సమన్వయం ఎంత పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో దాతలు అమ్మాక్స్ చైర్మన్ దశరథ రెడ్డి, శ్రీపురం సీతారామయ్య, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి. బాలాజీ, పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, నాయకులు కుట్టి, గిరిబాబు, నాగరాజు,సుధాకర్,ఖాజాపీర్ చాంద్ భాష, బాబాజాన్, లోకేష్, సుబ్బు, జిల్లా ఉపాధ్యక్షురాలు పర్వీన్, ప్రమీలమ్మ లతో పాటు జనసేన అనాయకులు దిలీప్ కుమార్, హరీష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి వైభవంగా గ్రామోత్సవం



వడమాలపేట, జూలై 11 ప్రభాతవార్త: అప్పలాయ గుంటలో అభయహస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి శనివారం సాయంత్రం ఊంజల్‌సేవ, గ్రామోత్స వాలను వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అలంకరణ అనంతరం భక్తులను సర్వ దర్శనానికి అనుమతించారు. సాయంత్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారిని ఊయలలో కొలువుదీరారు. చిద్విలాసంగా గంటపాటు ఊయల లూగుతూ శ్రీనివాసుడు భక్తులను కటాక్షించారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడా వీధుల్లో విహరించారు. భక్తులు ధూపదీప నైవేద్యాలు స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలచే...ప్రపంచ జనాభా దినోత్సవం




తిరుపతి హెల్త్, జూలై 11 ప్రభాతవార్త: శ్రీ వేంకట్వేర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటి మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు ప్రపంచ జనాభా దినోత్సవంను నిర్వహించడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. డీన్ డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమామహేశ్వర రావు, కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డా. అంజు డి ఆదే, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ నోడల్ ఫ్యాకల్టీ డా.విశ్వేశ్వర రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీన్ డా.అలోక్ సచన్ మాట్లాడుతూ స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రపంచ జనాభా దినోత్సవం 1987న జూలై 11వ తేదీన ప్రారంభం అయిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన కార్యక్రమం అని తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన పోస్టర్ ప్రెసెంటేషన్ వీక్షించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. అంజు డి ఆదే మాట్లాడుతూ జనాభా నియంత్రణలు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను మరియు జనాభా శాతంలో వచ్చిన మార్పులు వాటి కారణాలు, పరిణామాలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి కులంకుశంగా వివరించారు. ప్రపంచ జనాభా యొక్క థీమ్ యువత ఆశలు మరియు ఆశయాలను సాకారం చేయడం నేడు, భవిష్యత్తు కోసం అని తెలియ జేశారు. ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ నోడల్ ఫ్యాకల్టీ ప్రొ. విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచ జనాభా ఎక్కువ అవడం వలన ఆహార భద్రత, పర్యావరణ ప్రభావాలు. ఆరోగ్య సంరక్షణ, నిరక్షరాస్యత వంటివి అధికమవుతాయని అందు వలన అందరూ జనాభా నియంత్రించడానికి, ఇతరు లకు తెలియజేయాలని తెలిపారు. కమ్యూనిటి మెడిసిన్ పి.జి ద్వితీయ సంవత్సరం విద్యార్థి డా. బాలాజీ గౌడ్ మాట్లాడుతూ తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు ప్రధాన మార్పులుగా ఉన్నాయని, పెరుగుతున్న జనాభా, వట్టణీకరణ దేశ భవిష్యత్తు సామాజిక, ఆర్థిక రంగాలను ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. కమ్యూనిటీ మెడిసిన్ పి.జి ద్వితీయ సం. విద్యార్థిని డా ప్రియదర్శిని మాట్లాడుతూ జాతీయ జనాభా విధానం (నేషనల్ పాపులేషన్ పాలసీ) అనేది జనాభా పెరుగుదలను నియంత్రించడానికి, ప్రజల ఆరోగ్య రక్షణ, కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన ఒక సమగ్ర ప్రణాళిక అని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, అల్లైడ్ హెల్త్ సైన్సస్ విద్యార్థిని విద్యార్థులు పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమామహేశ్వరరావు, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డా. మాధవి, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా సుధారాణి, కాలేజ్ అఫ్ అల్లైడ్ హెల్త్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా మధుబాబు, కమ్యూనిటి మెడిసిన్ విభాగపు ఫ్యాకల్టీ డా. సుజిత్ కుమార్, డా. రవిశంకర్, డా. చంద్రశేఖర్, డా.ప్రత్యుష , డా లలిత్, డా. భవాని, డా. ఐశ్వర్య, డా. పృద్విరాజ్, డా. శివ సంతోష్, డా. దినేష్, పి.జి విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ




పుత్తూరు, జూలై 11 ప్రభాతవార్త : పుత్తూరు ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ శనివారం ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. అలాగే ఎఐ ఆధారిత ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండక్షన్ స్టవ్‌లతో పరిశుభ్రమైన వాతావరణంలో వేగంగా, సురక్షితంగా పోషకాహారం తయారు చేయవచ్చని అందువల్ల చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సకాలంలో ఆహారం అందించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఎఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి తదితర వివరాలను కచ్చితంగా నమోదు చేయనున్నట్టు తెలిపారు. ఈ విధానం ద్వారా పోషకాహార లోపం వున్న పిల్లలను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన ఆరోగ్య సేవలు, వైద్య పరిరక్షణ, పోషకాహార సహాయాన్ని సకాలంలో అందించే అవకాశం వుంటుందని వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కల్యాణవేంకటేశ్వరునికి... ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, జూలై 11 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శనివారం సందర్భంగా భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవారిని ఊరేగించారు. సాయంత్రం 6గంటల నుంచి గంటపాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. వినిపించారు.

## తిరుచ్చి వాహనంపై దేవేరులతో శ్రీనివాసుడు



చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త: శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం ఆలయ అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

# ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ: ఏజీఎం శ్రీనివాసులు




## జీవకోన వీధుల్లో హోరెత్తిన గ్రీన్ ఇండియా నినాదాలు

తిరుపతి విద్య, జూలై 11 ప్రభాత వార్త

నానాటికీ పెరిగిపోతున్న కాలుష్యం, పర్యావరణ మార్పులపై సమాజాన్ని చైతన్యపరచడానికి తిరుపతి జీవకోన రామచంద్ర నగర్ పరిధిలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శనివారం నడుం బిగించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణను కాంక్షి స్తూ ఒక బృహత్తర అవగాహన ర్యాలీ నిర్వహించారు. వృక్షో రక్షతి రక్షి తః అనే ప్రాచీన సూక్తిని, సేవ్ ప్లాంట్స్ సేవ్ లైవ్స్ అనే ఆధునిక నినాదాలను జోడిస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శన స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. రామచంద్ర నగర్‌లోని పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ పర్యావరణ చైతన్య ర్యాలీ సత్యనారాయణపురం, జీవకోన ప్రధాన కూడళ్ళ మరియు పరిసర వీధుల గుండా సాగింది. చేతుల్లో పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్లకార్డులు పట్టుకుని, మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు పురప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి మనకు తల్లి లాంటిదని, ఆమెను కాపాడుకోవాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందన్నారు. నేటి కాలంలో కాంక్రీట్ వనాలు పెరిగిపోయి పచ్చదనం కరువవుతోందని, ఈ పరిస్థితి మారాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షి ంచాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ, కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా విద్యార్థులలో చిన్నతనం నుంచే సామాజిక స్పృహ, పర్యావరణంపై మక్కువ పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ ర్యాలీ చేపట్టామన్నారు. విద్యార్థులు పర్యావరణ రక్షణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి సమాజంలో చైతన్యం తేవడం అభినందనీయమన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పచ్చదనాన్ని పెంచడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ సామాజిక బాధ్యతాయుత కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఆర్ ఐ వసంత్, ఏడీ షణ్ముగానంద రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్సీ బాలుర హాస్టల్స్‌ను తనిఖీ చేసిన వైద్యాధికారులు

నారాయణవనం, జూలై 11 ప్రభాతవార్త :



వ ం డ ్ ల ం ల ో ని పా ల వ ం గ ్ ళ ్ ం, నారాయణవనం ఎస్సీ హాస్టల్స్‌ను శనివారం స్థానిక వైద్యాధికారుల బృందం తనిఖీ చేశారు. పాలమంగళంలో డాక్టర్ దర్శిత్‌రాజ్, నారాయణవనంలో డాక్టర్ రాగసుధ తన సిబ్బందితో కలిసి క్షుణంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా హాస్టల్ గదులు బాగున్నదా లేదా అలాగే బాత్‌రూములు శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, గదుల్లోకి దోమలు రాకుండా దోమ తెరలు వేసి వున్నారా లేదా పరిశీలించారు, అలాగే మినరల్ వాటర్ సౌకర్యం కల్పించడాన్ని చూశారు. చివరకు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. సిబ్బంది సుధాకర్, హాస్టల్ వార్డెన్లు హరిబాబు, రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పులివర్తి



చిన్నగొట్టిగల్లు జూలై 11 ప్రభాతవార్త:

చిన్నగొట్టిగల్లు మండలం కోటబైలు పం చాయతీ నల్ల ఓబులవారిపల్లి గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై ప్రసంగించారు అయన రైతులతో మాట్లాడుతు అధికారం చేపట్టిన తొలిరోజే వివాదాస్పద ఖిల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఖిను రద్దు చేస్తూ తొలి సంతకం చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకే దక్కుతుందని తెలిపారు. ప్రతి రైతుకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకం పంపిణీ చేయాలని ధృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు, నల్ల ఓబులవారిపల్లి గ్రామంలో నిర్వహించిన రీసర్వేను రెవెన్యూ అధికారులు పారదర్శకంగా నిర్వహించారని,
ఈ రీసర్వే ద్వారా 385మందికి గాను 325 మంది రైతులకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు అందచేస్తున్నామని తమ భూ వివాదాలు సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని, రైతులకు వారి భూములపై సర్వ హక్కులు లభిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

## పుత్తూరు ఆర్టీసీ డిపోలో 75వ ఆవిర్భావ దినోత్సవం

పుత్తూరురూరల్, జూలై 11 ప్రభాతవార్త:



పుత్తూరు ఆర్టీసీ డిపోలో 75వ ఆవిర్భావ దినోత్సవం శనివారం పుత్తూరు డిపో కార్యదర్శి ఎస్. ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వి. మస్తాన్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి యూనియన్‌ను ఉద్దేశించి విజయాలు, పోరాటాలు గురించి వివరించారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ప్రతాప్, జోనల్ సహాయ కార్యదర్శి కె. సుజాత, జిల్లా ఉపాధ్యక్షుడు జి. జె. చంద్ర, జిల్లా ప్రచార కార్యదర్శి జె. సతీష్‌నాయుడు, డిపో ప్రెసిడెంట్ పి. ఏ. చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. వి. రావు, గ్యారేజీ ప్రెసిడెంట్ వేణు, గ్యారేజీ సెక్రటరీ మురళి, జిల్లా నాయకులు, డిపో నాయకులు గ్యారేజీ నాయకులు, కార్యకర్తలు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బాలుర గురుకులంలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

సత్యవేడు, జూలై 11 ప్రభాతవార్త:

సత్యవేడు మహాత్మజ్యోతి భాపులే బాలుర గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5,6,7,8వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల(ఇంగ్లీష్ మీడియం)లో భర్తీ కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఈ నెల 15వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 12.30గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సిన విద్యార్థులు ఈ నెల 13వ తేదీ సాయంత్రం లోపు పాస్‌పోర్టు సైజు ఫోటోలు రెండు, ఆధార్‌కార్డు జిరాక్స్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి స్టడీ సర్టిఫికెట్లను తీసుకుని వచ్చి పాఠశాలలో దరఖాస్తులను సమర్పించి హాల్ టికెట్‌ను పొందగలరని సూచించారు. వివరాలకు 7893306450, 9701957654, 9944209112 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## 2,700 పోస్టుల పోలీస్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలి:

మన్నం ప్రేమ్ కుమార్




తిరుపతి విద్య జూలై 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2,700 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ విద్యార్థి విభాగం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణం నుండి బాలాజీ కాలనీ వరకు విద్యార్థులు, నిరుద్యోగ యువతతో కలిసి ఈ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మన్నం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వారికి భారీగా ఉద్యోగాల భరోసా ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, తీరా సమయం వచ్చేసరికి కేవలం 2,700 పోస్టులు మాత్రమే విడుదల చేయడం ద్వారా యువత ఆశలను తీవ్రంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. ఈ అరకొర నోటిఫికేషన్ నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కనీసం 10,000 పోస్టులతో కొత్త మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌వీవీ నాయకులు, ఎస్వీయూ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష విధానంలో కీలక మార్పులు...

### నేడు విశ్వం విద్యాసంస్థల్లో నిపుణుల సదస్సు

తిరుపతి విద్య జూలై 11 ప్రభాత వార్త

తిరుపతి వరదరాజ నగర్‌లోని విశ్వం విద్యాసంస్థల ఆవరణలో 2027 జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షపై ఉచిత అవగాహన సదస్సును జూలై 12 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది నవోదయ ప్రవేశ పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. ఇప్పటి వరకు ఉన్న మెంటల్ ఎబిలిటీ, అర్థమెటిక్, భాషా పరీక్షలతో పాటు, ఈ విద్యా సంవత్సరం నుండి కొత్తగా పర్యావరణ అధ్యయనం అంశాన్ని కూడా సిలబస్‌లో చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఎలా సిద్ధమవ్వాలనే దానిపై నిపుణులు ఈ సదస్సులో సమగ్ర అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రస్తుత 2026-2027 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని, దరఖాస్తు చేసుకోవడానికి జూలై 31,2026 చివరి తేదీ అని ఆయన తెలిపారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేని ఈ ఉచిత సదస్సుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 86888 88802, 86888 88803 నంబర్లలో సంప్రదించవచ్చని డాక్టర్ విశ్వనాథ రెడ్డి సూచించారు.

## డిప్యూటీ సీఎం పవన్ శస్త్రచికిత్స విజయవంతం...

### తిరుపతిలో జనసేన సంబరాలు



తిరుపతి విద్య జూలై 11 ప్రభాత వార్త

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శస్త్ర చికిత్స నుంచి త్వరగా కోలు కోవాలని కాంక్షి స్తూ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం అలిపిరి గరుడ సర్కిల్ వద్ద శ్రీవారికి కర్పూర హారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. పవన్ కళ్యాణ్‌కు కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, దేశం, రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా, ప్రజల బాగు కోసం నిరంతరం తపించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకుని, మళ్లీ ప్రజాసేవకు పునరంకితమయ్యేలా ఆశీర్వదించాలని ఆ ఏడుకొండల స్వామిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 14 గ్రామాల్లో పశువులకు విస్తృత స్థాయిలో ఉచిత చికిత్సలు

## విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంచేందుకే శిబిరాలు



తిరుపతి విద్య జూలై 11 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన తిరుపతి పశువైద్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఉచిత పశువైద్య శిబిరాలు శనివారం విజయవంతంగా ముగిశాయి. పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య మార్గదర్శకత్వంలో జూలై 5 నుండి 11వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో ఈ శిబిరాలను నిర్వహించారు. తొండవాడ, పాత సానంబట్ల, కొత్త సానంబట్ల, రెడ్డివారిపల్లి, నరసింగాపురం, బొప్పరాజుపల్లి, రాయలచెరువు, మండపంపల్లి, మల్లయ్యపల్లి, సొరకాయలపాలెం, గంగిరెడ్డిపల్లి, పూదిపట్ల, చెర్లోపల్లి తదితర గ్రామాల్లో పశుపోషకులకు వారి గ్రామాల వద్దనే నాణ్యమైన సేవలు అందించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య మాట్లాడుతూ, ఇటువంటి శిబిరాలు పశువుల ఆరోగ్య రక్షణకే కాకుండా, పశువైద్య విద్యార్థుల్లో సామాజిక సేవా దృక్పథాన్ని, క్షేత్రస్థాయి ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ ఏడు రోజుల శిబిరాల్లో పశువులకు విస్తృత స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించారు. మొత్తం 267 గైనకాలజీ కేసులకు ప్రత్యేక చికిత్సలు అందించగా, 432 పశువులకు పేలు మరియు ఇతర బాహ్య పరాన్నజీవుల నివారణ కోసం డీటికింగ్ ద్రావణాన్ని స్ప్రే చేశారు. అదేవిధంగా 1,000కు పైగా పశువులకు నట్టల నివారణ (డీవార్మింగ్) చికిత్సలు అందించారు. అంతేకాకుండా, పాడి పశువుల్లో ఖనిజ లోపాలను నివారించి, ఆరోగ్యం, పాల దిగుబడిని మెరుగుపరిచేందుకు 1,000 మందికి పైగా రైతులకు ఏరియా స్పెసిఫిక్ మినరల్ మిక్చర్ ను ఉచితంగా పంపిణీ చేశారు. వీటితో పాటు మైనర్ సర్జరీలు నిర్వహించడంతో పాటు వివిధ సాధారణ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు ఉచిత మందులను అందజేశారు. ఈ శిబిరాల విజయవంతమైన నిర్వహణలో చంద్రగిరి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎ. ప్రసాద్ క్షేత్రస్థాయి సమన్వయం మరియు నిర్వహణలో కీలక పాత్ర పోషించగా, స్థానిక పశువైద్యాధికారులు, సిబ్బంది సహకారం అందించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ జె. దేవరత్నం, డాక్టర్ పి. రమ్య ఈ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా సమన్వయం చేశారు. ఈ ఉచిత శిబిరాలకు వివిధ గ్రామాల రైతులు, పశుపోషకుల నుంచి విశేష స్పందన లభించింది.

# తిరుపతి డివిజన్

## సంస్కృత వర్సిటీని సందర్శించిన రాజా బాబు సింగ్



తిరుపతి విద్య, జూలై 11 ప్రభాత వార్త

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని మధ్యప్రదేశ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రైల్వేస్) రాజా బాబు సింగ్ ఐపీఎస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి (వైస్ చాన్సలర్) ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా ఆయనకు ఘన స్వాగతం పలికి, యూనివర్సిటీ విశేషాలను వివరించారు. అనంతరం అడిషనల్ డీజీపీ రాజా బాబు సింగ్ వర్సిటీ ప్రాంగణంతో పాటు సంస్కృత హెరిటేజ్ కారిడార్, యోగా విభాగం, జగన్నాథ్ రీసెర్చ్ సెంటర్‌లను సందర్శించి, అక్కడ జరుగుతున్న వివిధ విద్యా విషయక (అకడమిక్) కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు. సంస్కృత భాషాభివృద్ధికి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ప్రత్యేకించి యోగా విభాగం నిర్వహిస్తున్న పాఠ్యక్రమాలు, శాస్త్రీయ పతంజలి యోగ విశేషాలపై ఆయన ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. భారతీయ సంస్కృతి సంరక్షణకు, సంస్కృత పరిశోధనలకు ఈ విశ్వవిద్యాలయం ఒక ముఖ్య గమ్యస్థానంగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. ఈ సందర్శనలో భాగంగా వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అడిషనల్ డీజీపీకి సంస్కృతం సైన్స్ అనే పుస్తకాన్ని బహూకరించి వర్సిటీ చేస్తున్న పరిశోధనలను వివరించగా, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా వర్సిటీ అకడమిక్, కల్చరల్ ప్రణాళికలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా విభాగ అధ్యాపకులు డాక్టర్ కేసీఎస్ లోకేష్, డాక్టర్ టి. శివకుమార్ , అకడమిక్ సెక్షన్ సిబ్బంది వికాస్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురంలో నూతన వాటర్ పైప్‌లైన్ ప్రారంభం

తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీలో నూతన వాటర్‌పైప్ లైన్‌ను శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. అశోక్ ప్యాలెస్ నుండి శ్రీనివాసపురం పంచాయతీ సచివాలయం వరకు సుమారు రూ. 40లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పైప్‌లైన్ ద్వారా ఈప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగు పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పని చెస్తోందని, ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్, పంచాయతీ కార్యధర్శి మాధవి, టిడిపి నాయకులు గణపతినాయుడు, జెబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చోరీలో దొంగల కొత్త ఎత్తుగడ

### సిఐ సురేష్‌కుమార్



చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త:

మొబైల్ ఫోన్ కొట్టేయడంలో దొంగలు కొత్త కొత్త ఎత్తుగడలకు పాల్పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలని సిఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. పోలీసు నిఘా వర్గాల సమాచారం మేరకు .. తిరుపతి పరిసరాలలో మొబైల్ ఫోన్స్ కొట్టేసే దొంగల ముఠా తిరుగుతున్నట్లు తెలిపారు. దొంగలు ద్విచక్ర వాహనంలో వెళుతూ అదుపుతప్పి పడిపోతున్నట్లు నటించి సాయం చేద్దామని వెళ్ళిన వారి మొబైల్ ఫోన్ లాక్కుని పారిపోతున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనం నుండి పడిపోతున్నట్లు కనిపిస్తే ఎవరు ఏమిటనేది గమనించాలని సూచించారు. ఒకడు పడిపోతున్నట్లు నటిస్తే మరొకడు సాయం చేసినట్లు వస్తాడని పొరబాటున మీరెళ్ళి సాయం చేద్దామనుకుంటే ఆ ఇద్దరు మీ ఫోన్లు లాక్కుని వెళ్ళిపోతారని అన్నారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే నిందితుల ద్విచక్ర వాహనం నంబర్‌ను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు, ఎవరైనా కొత్త వ్యక్తులు మీ ప్రాంతాలలో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్..



తిరుపతి కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త :

జిల్లాలో జూలై 13 వ తేదీన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ Ð SIR-2026 కార్యక్రమం వున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం నాడు నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ శనివారం పేర్కొన్నారు...ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై 13 ( సోమవారం ) న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్2026 కార్యక్రమం వున్న నేపథ్యంలో మండల స్థాయి, డివిజన్ స్థాయి జిల్లా వ్యాప్తంగా సిబ్బంది అందురు సర్ కార్యక్రమం లో పాల్గొని నిమగ్నమై ఉన్న నేపథ్యంలో జిల్లా , డివిజన్ , మండల స్థాయి అధికారులు వివిధ విధులను నిర్వహిస్తున్నందున జిల్లా వ్యాప్తంగా సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ )కార్యక్రమాన్ని రద్దు పరుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు .ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సంస్కృత వర్సిటీలో వ్యవసాయంపై జాతీయ సదస్సు



తిరుపతి విద్య జూలై 11 ప్రభాత వార్త

తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారతీయ జ్ఞాన సంప్రదాయంలో వ్యవసాయం అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు శుక్ర వారం ఘనంగా నిర్వహించ ్బ డింది. వర్సిటీకి చెందిన భారతీయ జ్ఞాన పరంపరా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో 75 మంది అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లి ప్రకృతివనం వ్యవస్థాపకులు ఎం.సి.వి. ప్రసాద్ ప్రసంగిస్తూ.. ప్రాచీన గ్రంథాలలో పేర్కొన్న వ్యవసాయ సూత్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఆఫ్రికా దేశాలలోని సహజ వ్యవసాయ విధానాలను ఉదాహరణగా పేర్కొంటూ, ప్రకృతితో మమేకమైన సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ కె.వి. నారాయణరావు మాట్లాడుతూ, సింధు నాగరికత నాటి ప్రాచీన భారతీయ వ్యవసాయ జ్ఞానం ప్రకృతి ఆధారితమైనదని, నేటి సమాజానికి కూడా అది ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. డీన్ ప్రొఫెసర్ రజనీకాంత శుక్లా భారతీయ జ్ఞాన సంప్రదాయాలపై పరిశోధనలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం జరిగిన సాంకేతిక సమావేశాలలో ప్రొ. నిరంజన మిశ్రా, డా. గిరిజాప్రసాద షడంగి, డా. ఆర్. సుబ్రహ్మణ్య భిడే, డా. బలభద్ర ఉపాధ్యాయ, ప్రొ. ఎ. శ్రీపాద భట్, ప్రొ. నారాయణ పూజార, ప్రొ. పరిమితా పండా తదితర ప్రముఖ పండితులు వేదాలు, అర్థశాస్త్రం, మహాభారతంలో వ్యవసాయానికి ఉన్న శాస్త్రీయ, పర్యావరణ ప్రాధాన్యతలపై విశ్లేషణాత్మక ఉపన్యాసాలుచేశారు. ఈసదస్సును డా. శివరాం భట్, డా. కుమార బాగేవాడిమఠ సమన్వయం చేశారు.

## కుటుంబ నియంత్రణతోనే కుటుంబ సంక్షేమం

### డాక్టర్ సుమలత

నింద్ర, జూలై 11 ప్రభాతవార్త :



కుటుంబ నియంత్రణతోనే కుటుంబ సంక్షేమం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సుమలత తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురష్కరించుకొని ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, బిడ్డబిడ్డకు మధ్య ఎడం పాటించాలని అప్పడే తల్లిబిడ్డ క్షేమంగా వుంటారని తెలిపారు. బిడ్డకుబిడ్డకు తేడా తప్పనిసరిగా మూడు సంవత్సరాలు వుండాలని వాటి వలన చాలా ప్రయోజనాలు వుంటాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టరు వినీషా, డిప్యూటిహెచ్ఈఓ గోపి, సిహెచ్ఓ శ్రీదేవి, హెచ్‌యస్ సురేష్, వరలక్ష్మి, హెచ్ఎ ప్రసాద్, ఓపి స్టాఫ్ ఎయన్‌యం, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

